# సాహసకేళి

ఇప్పుడు నేను నాల్గవ ఫారం చదువుతున్నాను, అప్పటి రోజుల్లో మాకు శరభయ్యా పంతులుగారే తెలుగు మాష్టారు. కళ్లజోడు, గ్లాస్కో-పంచ, ఖద్దరులాల్చీ, లోపల అల్లికబనీను వేసుకుని స్కూలుకు వచ్చేవారు. పాఠాలు బోధించడంలో ఆయన యెంత శ్రద్ధగా వుండేవారో, పిల్లలందరూ కూడా పాఠం వినడంలో అంత శ్రద్ధగా వుండేవారు. పిల్లలు వేసే టోపీలలో సాధారణంగా పడేవారే కాదు. కాని ఒకవేళ పడ్డారా, ఆ రోజున పిల్లల మీద మండిపడి, పాఠాలు చెప్పకుండా, క్లాసుకు సెలవిచ్చి గాడిదల్లే తిరగమనేవాడు. అందుకని యెప్పుడూ మేము ఆయనగార్ని టోపీలో వేయాలని చూసేవాళ్లం.

ఆయనకి పొడుం అలవాటు బాగావుంది. అంటే ఆయన పట్టినంత పొడుం పట్టు పట్టేవారు అరుదుగా వుంటారు. అందుచేత నశ్యం ముక్కులో మూడునిద్రలు చేస్తూ, ఆయనదగ్గిరకి ఒకసారి వెళ్లిన వారిని మళ్లీ వెళ్లకుండా చేస్తుంది. అంటే అంతకంపు అన్నమాట. క్లాసులో యెవరైనా అల్లరిచేస్తే వాళ్లని శరభయ్య పంతులుగారు దగ్గిరకి పిలిచేవాడు. అంటే ఆయన దగ్గరకి వెళ్లినవాడు మళ్లీ తన స్థానంలోకివచ్చి కూర్చునే వరకు శ్వాస పీల్చ లేదనే మనం అర్థం చేసుకోవాలి. "కాబట్టి ఆయనగారి దగ్గరకి వెళ్లే అవసరం లేకుండానైనా చేసుకోవాలి, లేకపోతే ఆయన దగ్గర ఆకంపు లేకుండానైనా చేయాలి" అని మేమందరం ఆలోచించాము.

మేము ఆయన దగ్గరకి వెళ్లకుండా చేసుకోవటం అసంభవం. ఎందుచేత నంటారా, మేము అల్లరిలో ప్రసిద్ధికాంచిన వాళ్లము. అందుచేత ఆయనగారి దగ్గరనుంచి ఆకంపు రాకుండా చేసుకోవాలి అంటే ఆయనగారి పొడుం అలవాటు మాన్పాలి. అదియెట్లా?

**పెండ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి**

అప్పట్లో మాదొక బాచ్ వుండేది. ఆ బాచ్‌లో నేను, నరహరి, రఘు,— మేము ముఖ్యమైన వాళ్లం. రోజూ రాత్రిపూట ఎనిమిదిన్నర గంటలకి పడుకుని తీవ్రంగా ఆలోచించే వాళ్లం.

ఎన్నడూ శరభయ్యగారు పొడుం పీల్చినప్పుడు తుమ్మేవాడు కాదు. కాని ఒక రోజున పొడుం పీల్చిన తర్వాత గంటన్నర వరకూ తుమ్ముతూనే వున్నారు. ఇది నాకేమీ అర్థంకాలేదు. కాని నరహరి మాత్రం యెందుకో తెగనవ్వుతున్నాడు. ఏమిటిరా అని అడిగితే నవ్వే జవాబు.

ఇంకొక రోజున వస్తూనే డ్రాయరు తెరిచి పొడుండబ్బా తీసి, పీల్చకుండానే మళ్లా మూతవేసి, బెత్తంతీసి 'ఈ పెధపని చేసిందెవడురా?' అంటూ సరాసరి నాదగ్గరికే వచ్చా.

"ఏమిటిసార్?" అన్నాను.

"అలాగేం? నీకేమీ తెలియదన్నమాట!" అని నాదగ్గరనుంచి రఘు దగ్గరకు వెళ్లారు. "ఏరా, రఘూ! ఏమిటి?" అన్నాడు శరభయ్యగారు వికటంగా. "అబ్బెబ్బె బ్బెబ్బే! నాకేమీ తెలియదుసార్!" అన్నాడు ముందుగానే రఘు. ఇంతలోనే ప్యూను యేదోనోటీసు తీసుకువచ్చాడు. లేకపోతే రఘు వీపు వాచిపోయేదే.

అసలు కారణం లేకుండానే యెందుకు బెత్తం తీసుకువచ్చాడో నా కప్పట్లో తెలియలేదు.

ఆ మర్నాడు నేను తల దువ్వుకుంటుంటే "చూశావురా, మన తడాఖా?" అంటూ నరహరి సరాసరివచ్చి నా చేతులోని అద్దం, దువ్వెన లాక్కుని తను తలదువ్వుకోటం మొదలెట్టాడు.

"ఏమిటిరా?" అని అడిగా.

"ఏమిటంటావేమిటీ" మొన్న క్లాసులో మన శరభయ్యగారు అంతంత తుమ్ములు యెందుకు తుమ్మారనుకున్నావ్?"

"అవును, ఎందుచేతనంటావ్?" అన్నాను.

"అదంతా మనచేతి చలవేరా భాయ్"

"అంటే?"

"అంటే, శరభయ్యగారి నస్యంలో కారం కొట్టేశాంరా

బ్రదర్. అందుచేతనే పాపం శరభయ్యగారు గంటన్నర వరకూ మేక తుమ్ముతూనే వున్నారు" అన్నాడు.

"అయితే మాత్రం ఆయన పొడుం మానేయ లేదుగా?"

"ఆయన చేత పొడుం మాన్పించటం మనవల్ల కాదురా" అన్నాడు. ఇంతలో రఘుకూడా వచ్చాడు.

"నిన్న మాస్టారు నిన్ను కొట్టబోయా రెందుకురా?" అని రఘుని అడిగాడు.

"ఇందుకు!" అని జేబులోనుంచి ఒక చిన్న పొట్లం తీసి బయట పెట్టాడు నవ్వుతూ.

అది ఏమిటో అని పొట్లం విప్పి చూస్తే, పొడుం.

"ఇదేమిటిరా?"

"శరభయ్యగారి పొడుం."

"సొంతం ఖాళీ చేసావల్లే వుందే?"

"ఓ శుభ్రంగా"

"ఏరా, రఘూ! శరభయ్యగారి పొడుం అలవాటు పోయినట్లేనా?" అని అడిగాడు నరహరి.

"ఓరి బాబూ అదిమాత్రం మనవల్ల కాదురా!"

"అయితే మనం మాన్పుతాం చూడరా" అని నా మేకపోతు గాంభీర్యం చూపించాను.

ఆ మధ్యాహ్నమే ఒక అణా మైనం కొనితెచ్చి, యెవరికీ చూపకుండా ఒక తేలును తయారు చేశాను. ఆ మైనాన్ని కరిగి కరిగి నానా తంటాలుపడి చేసినందుకు అది బాగానే తయారయింది. అది జాగ్రత్తగా జేబులో పెట్టుకొని తీసికెళ్లి, శరభయ్య పంతులుగారు డ్రాయరులో పెట్టిన నశ్యండబ్బిలో దానినిపెట్టి, మళ్లీ యథాప్రకారంగా యివతలకు వచ్చేశాను.



డ్రాయరు తెరచి పొడుండబ్బాతీసి పీల్చుకుండానే మళ్ళా మూతవేసి, బెత్తంతీసి 'ఈ వెధవపని చేసిందెవడురా?' అంటూ సరాసరి నా దగ్గిరకే వచ్చారు.

శరభయ్యగారికి సహజంగా తేలంటే భయమే. కాని ఆరోజున మాత్రం అది మైనపుతేలని ఆయనకి యెలా తెలిసిందో యేమో గాని, దాన్ని పట్టుకుని నెమ్మదిగా డ్రాయరుమీద పెట్టి అది మైనపు తేలో, లేక నిజమైన తేలో చెప్పమన్నాడు క్లాసులో ప్రతివాణ్ణీ. అందరూ నిజంగా తేలేనని చెప్పారు. కాని నన్నడిగే సరికల్లా వెంటనే మైనపుతేలని చెప్పేశాను, నోటి నుండి ఆమాట అప్పటికి వచ్చింది కనుక.

అప్పుడాయన నవ్వుతూ నాదగ్గ

(43-వ పేజీ చూడండి)

కలిపి బిస్కట్లుకొని ఆపిల్లకు పెట్ట మన్నాడు" అన్నాను.

"ఆమాత్రానికి చచ్చిపోతుందిరా!... ఖర్మ" అంది మాఅమ్మ.

"నేను పోవాలని అనుకుంటే.. వాళ్ళపిల్ల చావక ఏంచేస్తుందేమిటీ" అన్నాను.

"తప్పురా... నాయనా" అంది మా అమ్మ నానోరు నొక్కుతూ. ★

## మైనపు తేలు

(37-వ పేజీ తరువాయి)

రకువచ్చి దొంగని పట్టేశానన్నట్లు నా చెవి లంకించుకుని, డ్రాయరు దగ్గరకు నడిపించి తీసుకెళ్ళి, నాము ఖం క్లాసులో వాళ్లందరికీ చూపించాడు. అది మైనపుతేలని యెలా కనిపెట్టాడో తెలుసు కోవాలనుకున్నాను. నాకళ్లు ఆ తేలువైపుకు తిరిగినయి - అరె! అసలు దానికి కాళ్లే లేవు. అప్పుడు గుర్తు కొచ్చిందినాకు, ఆ హడావుడిలో దానికి కాళ్లుపెట్టటం మర్చిపోయినట్లు.

"ఏరానాన్నా! నువ్వేనటరా, యీ తేలును సృష్టించింది? బ్రహ్మదేవుడు డిగ్రీ పొందుదామనుకున్నావేమిటి?..... వెధవ, వెధవ చేష్టలు చేస్తున్నావా" అని నన్ను ఆదవడా, యీదవడా యిడ్లీలంత మందాన వాచేటట్లు వాయించి, అది చాలక బెత్తంతో వీపు రామ కీర్తన పాడించి, నా మైనపుతేలు కాస్తానలిపి అవతల విసిరేశాడు... చివరికి నేనెంతో కష్టపడి సృష్టించిన మైనపుతేలు కాస్తాపోయింది. ఆరోజున మాకు శలవు కూడ యివ్వలేదు; నా దవడలు యిడ్లీలంత మందాన వాచిపోయినయ్. ఇన్నికష్టా లనుభవించినా, ఆయన గారు పొందుం మాత్రం మాన లేదు. ★

## ★ ముచ్చటగా ముగ్గురు ★

(35-వ పేజీ తరువాయి)

చివరి కే అడ్డకట్టకో కొట్టుకొని ముక్కలు ముక్కలై పోతే నాగతి ఏమౌతుంది?

ఇవన్నీ ఆలోచించేసరికి నాకు మా మిత్రుడి మీద ఒళ్లు మండుకొచ్చింది. పంటులో రెండోగడ లేనప్పుడు, వున్న ఒక్క గడనీ వాడా విధంగా పట్టుకు వుడాయించినందుకు నాకు వాడిమీద నిజంగా కోపం వచ్చింది. పంటు వదిలిపోదల్చుకొన్నవాడు, కనీసం ఆ గడని వదలిపెట్టి పోవచ్చునే?

నాపంటు ఒంటరిగా పావుమైలు దూరం కొట్టుకు పోయింది. అక్కడ చేపలవేటకు వుపయోగించే పంటు యింకోటి ఎదురైంది. దాంట్లో యిద్దరు మునలి బెస్తవాళ్లు వున్నారు. వాళ్లపడవ పోతున్న దారికి అడ్డంగా నదీప్రవాహంలో పడి నాపంటు కొట్టుకు రావటం చూసి, వాళ్లు నాపంటుని ఆపమని కేకలు పెట్టారు.

ఈ పంటుని ఆపటం నాకు శక్యంకాదని నేనూ కేకపెట్టాను.

ప్రయత్నమైనా చెయ్యవేమని వాళ్లు నన్ను కోపంగా అడిగారు. అప్పుడు చెప్పాను— నా అవస్థ అంతా. నామీద జాలిదలిచి వాళ్లు నాకో గడ అందించి నన్ను బతికించారు. తరువాత కనుక్కొందును కదా— మరో ఏభైగజాల దూరంలోనే పెద్ద అడ్డకట్ట వుందట. వాళ్లు అక్కడ నాకు ఎదురైనందుకు నేను ఎంత సంతోషించానో మాటల్లో చెప్పలేను.

(ఇంకా వుంది.)

---

ఉపాధ్యాయుడు : సోమూ! సూర్యుని జగద్బాంధవు డని ఎందుకంటారు?

సోము : మనకి సగం కిరసనాయిల్ మిగుల్చుతాడండి సార్! అందుకని.

—పి. రామచంద్రరావు, జి. సాంబశివరావు, విజయవాడ.

"ముద్దాయీలు నిన్నేమని తిట్టారు?" అన్నారు పంతులుగారి ప్లీడరు,

"పెద్దమనుష్యులు వినరాని"వని పంతులుగారంటే, "పోనీ, జడ్జీ చెవులో వూదెయ్!" అన్నారు!

ప్రభాకరం, భాస్కరం.

---

శ్రీమదాంధ్ర
మహాభారతము
ఉద్యోగపర్వము
వెల రూ. 1-0-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు-1